



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 9 మే 2025

పేజీలు 8



# "పట పటా"

**-శరవేగంతో భూ రీసర్వే -తప్పుల తడకగా భూమి కొలతలు**



**- సక్రమంగా కొలవలేదని మండిపడుతున్న రైతులు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం పందికుంట గ్రామ పొలంలో శరవేగంతో పటపటా జరిగిపోయిన రీ సర్వే తప్పులతడకగా ఉండటంతో రైతులు పటపటమని పళ్లు కొరుకుతున్నారు. ఏ రికార్డులు చూసి సర్వే చేశారో కూడా తమకు అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీ సర్వే అనంతరం రైతులకు ఇంటింటికీ వారి భూమి వివరాలు అందజేశారు. వాటిని చూస్తే ఒకరికి తగ్గుతాది, మరొకరికి పెరుగుతాది. ఎక్కడోకచోట ఇలా జరగడం సహజమే! కానీ ప్రతి ఊర్లోనూ ఇలాగే ఎందుకు జరిగిందో ఎవరికీ అర్థం కావడం లేదు. పైగా అసలు భూమే లేనోళ్లకు ఎకరాల భూమి వచ్చేసింది.అదెలా సాధ్యమైంది. మరో విషయం ఏమిటంటే ఇక్కడ అవినీతిగానీ, కక్ష సాధింపు గానీ లేవు. మరెందుకు ఇన్ని తప్పులు జరిగాయి. ఇలాంటి తప్పులను సరి చేసుకునేందుకు రైతులు మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అగత్యం ఏర్పడింది. మళ్లీ సర్వే చేసినా భూమి వివరాలు కచ్చితంగా వస్తాయనే నమ్మకం లేదు.




**న్యాయవాదుల కుటుంబానికే అన్యాయం**

పందికుంట గ్రామంలోని కానాల సూర్యనారాయణరెడ్డికి ఇద్దరు కుమారులైతే ఇద్దరూ న్యాయవాదులుగా ఉన్నారు. వారి భూమిలో కొంత రీసర్వే చేశారు. తొమ్మిది సర్వే నెంబర్లలో భూమి కొలిస్తే ఏడు నెంబర్లలో భూమి తగ్గింది. రిజిస్ట్రేషన్ పత్రాలు, వన్ బీ, అడంగల్ ప్రకారం 43 సర్వే నెంబర్లో 2.70 ఎకరాలు ఉండగా సర్వే అనంతరం 48 సెంట్లు తగ్గించి 2.22 ఎకరాలు చేశారు. అలాగే 42 నెంబర్లో 2 ఎకరాలను 1.32 ఎకరాలకు, 208లో 1.40 ఎకరాలను 96 సెంట్లకు, 155లో 92 సెంట్లను 69 సెంట్లకు, 146లో 2.10 ఎకరాలను 1.98 ఎకరాలకు, 364(1)లో 80 సెంట్లను 60 సెంట్లకు, 364(2)లో 80 సెంట్లను 58 సెంట్లకూ తగ్గించారు. మొత్తం 10 ఎకరాలా 72 సెంట్లు రీసర్వే చేసి 8 ఎకరాలా 35 సెంట్లు మాత్రమే ఉన్నట్లు పత్రాలు పంపించారు. అంటే 2 ఎకరాలా 37 సెంట్లు తగ్గించారు. ఈమాత్రం భూమి రూ.50 లక్షలు చేస్తుంది. పెద్ద పెద్ద భూతగాదాల కేసులు మిగతా 2లో




# డేంజర్...డేంజర్

**- వేలాడుతున్న యమపాశాలు**

**- నిలబడి చేతులెత్తితే అందుతున్న కరెంటు వైర్లు**

**- భయాందోళనలో ప్రజలు**

**- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు**



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:**
రాజంపేట మండలం బోయనపల్లిలో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల సమీపాన మరియు కడప చెన్నై ప్రధాన రహదారి పక్కనవీధిలో విద్యుత్ అధికారులు ఏర్పాటుచేసిన కరెంటువైర్లు ఓ మనిషి నిలబడి చేతులు పైకెత్తితే అందుతున్నాయి. మరీ అంత నిర్లక్ష్యంగా ఎందుకు విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారో తెలియడం లేదు. ఈ ప్రాంతంలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ప్రైవేటు హాస్టల్స్‌లో ఉంటూ నిత్యం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఈ ప్రాంతంలో తిరుగుతూనే ఉంటారు. పొరపాటున చూసుకోకుండా ఆ వేళ్ళ కింద నుంచి వెళితే ఏ విద్యార్థికి ఏ ప్రమాదం జరుగుతుందో తెలియడం లేదు. గాలి వానలు వచ్చినప్పుడు వైర్లు ఇప్పుడు ఉన్న ఎత్తు కంటే మరి కొంచెం తక్కువకు దిగి ఉయ్యాలలు ఊగినట్లు ఊగుతూ ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ కరెంటు వైర్లు ఉన్న విద్యుత్ స్తంభాల పక్కనే నూతనంగా అనేక నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. నిర్మాణాల పరికరాల కోసం నిత్యం ట్రాక్టర్ లు, లారీలు తిరుగుతూ ఉంటాయి. పొరపాటున కార్మికులకు వైర్లు తగిలితే ఏంటి పరిస్థితి. ఈ సమస్యపై చుట్టుపక్కల ప్రజలు, హాస్టల్స్ యజమానులు అనేకసార్లు విద్యుత్ అధికారులకు వివరించిన వారు పెద్దగా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకచోట నుండి మరోచోటికి విద్యుత్ కనెక్షన్ తీసే సమయంలో విద్యుత్ మిగతా 2లో

## అధికారిక లాంచనాలతో
# పాలకొండ్రాయుడు అంత్యక్రియలు

**-రాయుడు చివరి చూపు కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**-శోకసముద్రంలో కుటుంబ సభ్యులు** 2లో







## డేంజర్,,,డేంజర్,,

**(మొదటి పేజీ తరువాయి)**అధికారులు అనేక జాగ్రత్తలు వహించాలి. అలాంటివి పాటించకుండా ఇష్టం వచ్చినట్లు కనెక్షన్లు కోసం వైర్లు లాగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని చుట్టుపక్కల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు గురువారం నిలబడి చేతులెత్తితే వైర్లు అందుతున్నాయి ఇదేనా విద్యుత్ అధికారుల పనితీరు అంటూ నిరసన వ్యక్తం చేశారు.

## ఆటోను ఢీ కొట్టిన స్కార్పియో ముగ్గురుకి గాయాలు



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట జాతీయ రహదారి పై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.రైల్వేకోడూరు నుంచి రాజంపేట కు వెళుతున్న స్కార్పియో కారు ఓబులవారిపల్లె నుండి కోడూరుకి వెళ్తున్న తమలు పాకుల బుట్టలను వేసుకుని వస్తున్న ఆటోను వేగంగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్‌తోపాటు మరో ఇద్దరుకి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తహసీల్దార్ చొరవతో దారి సమస్య పరిష్కారం



**కలికిరి మేజర్ న్యూస్:** మండలంలోని పారపట్ల గ్రామ పంచాయతీ కురవపల్లి నందు గత కొద్దిరోజులుగా ఉన్న దారిసమస్య తహసీల్దార్ మహేశ్వరి బాయ్ చొరవతో గురువారం పరిష్కారం అయింది. కలికిరి మండలం పారపట్ల గ్రామము మజరా కురవపల్లి నందు సర్వే నెంబర్లు 205,207,218 నందు బహుధా నదికి వెళ్ళుటకు 40 కుటుంబాల రైతులకు గత 80 సంవత్సరాలుగా వున్న దారిని కొంతమంది ఆక్రమించి మూసివేశారు. సదరు దారి సమస్యను గ్రామస్తులు తాసిల్దార్ కు విన్నవించగా గురువారం ఆమె కురవపల్లికి వెళ్లి గ్రామ పెద్ద మనుషులు మరియు గ్రామ రైతుల సమక్షం లో మూసివేసిన దారిని తిరిగి జెసిపి తో తెరిపించి గ్రామస్తులకు దారిని అందుబాటులోకి తెచ్చారు. దీంతో గత కొద్ది రోజులుగా బాహుదా నదిలోకి వెళ్లడానికి దారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు సమస్యను పరిష్కరించడంతో వారు తాసిల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల అభ్యున్నతికై పరితపించిన నాయకుడు పాలకొండరాయుడు

### - టిడిపి యువ నాయకుడు జునైద్ అక్బరీ కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజాశ్రేయస్సుకై పరితపించిన నాయకుడు పాలకొండ రాయుడని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు,టిడిపి యువ నాయకుడు జునైద్ అక్బరీ కితాబునిచ్చారు.రాయచోటి పట్టణం మాజీ శాసనసభ్యులు,మాజీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ టిడిపి నాయకులు సుగువాసి పాలకొండ రాయుడు స్వర్గస్తులైనారు. మదనపల్లి శాసనసభ్యులు ఆదేశాల మేరకు వారి పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన తెలుగుదేశం యువ నాయకులు జునైద్ అక్బరి మరియు తెలుగుదేశం నాయకులు నాదెళ్ల శివన్న,ఎస్.ఆర్ షంషీర్,హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,సహదేవ నాయుడు,పాలఏకరి రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ శివప్రసాద్ నాయుడు,సంగం హరి,రాజేష్,సల్మాన్,సాయి,ఫారుక్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.ఇందులో భాగంగా జునైద్ అక్బరి సుగవాసి బాలసుబ్రమణ్యం,ప్రసాద్ బాబులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషిచేసి,ఎమ్మెల్యే,ఎంపీగా ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.



## "పట పటా"

**(మొదటి పేజీ తరువాయి)**చూస్తున్న ఇద్దరు న్యాయవాదులున్న ఒక రైతు కుటుంబం విషయంలోనే ఇలా వ్యవహరించిన సర్వేయర్లు సాధారణ రైతు కుటుంబాల భూమి సర్వే విషయంలో మరెంత నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉంటారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**మరికొందరి విస్తీర్ణం పెరిగింది**

భూమి పెరిగిందనడానికి రెండు సర్వే నెంబర్ల వివరాలు చూద్దాం. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, వన్ బీ అడంగల్ ప్రకారం 43 సర్వే నెంబర్లో బండి లలితమ్మకు 90 సెంట్లు(డాక్యుమెంట్ నెంబర్ : 740/2015) ఉంటే ఇప్పుడు 2 ఎకరాలా 47 సెంట్లు వచ్చింది. అంటే ఒకటిన్నర ఎకరా పెరిగింది. అదే సర్వే నెంబర్లో బండి నాగిరెడ్డి పేరుతో 90 సెంట్లు భూమి ఉంటే ఇప్పుడు 1.64 సెంట్లు వచ్చింది. 74 సెంట్లు పెరిగింది. అలాగే ఆయన భార్య అక్కాయమ్మ పేరుతో ఆ సర్వే నెంబర్లో భూమే లేనప్పటికీ ఇప్పుడు కొత్తగా 51 సెంట్లు చూపిస్తున్నారు. అలాగే 364(1) నెంబర్లో ఎద్దప్పగారి భాస్కర్ రెడ్డికి 50 సెంట్లు ఉంటే 62 సెంట్లుగా, 364(3)లో 1 ఎకరా 50 సెంట్లు ఉంటే ఎకరా 79 సెంట్లుగా చూపిస్తున్నారు. మొత్తం 40 సెంట్లు పెరిగింది.

**జిల్లా అంతటా సమస్యలే!**

రీసర్వేపై జిల్లాలోని రైతులంతా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రీసర్వే అత్యంత వేగంగా చేసేసి తప్పుల తడకగా నమోదు చేయడం, రీ వెరిఫికేషన్, రీ ఫైల్ చేయకపోవడం వల్ల రైతులకు దీనివల్ల ఉపయోగం కన్నా కష్టనష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. ప్రభుత్వం తొందరపెడుతూ ఉండడంతో అధికారులు పని అయిందనిపిస్తే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా అటు తిరిగి ఇటు తిరిగి చెడ్డపేరు మాత్రం ప్రభుత్వానికే వస్తోందనే విషయాన్ని అధికార నాయకులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి రీసర్వే జాగ్రత్తగా చేయించాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. లేకపోతే గత ప్రభుత్వానికిమల్లే రీసర్వే వల్ల ఈ ప్రభుత్వం కూడా చెడ్డపేరు మూటగట్టుకోక తప్పదంటున్నారు.

**ఇప్పటికిప్పుడు వచ్చిన నష్టం లేదు**



మా కుటుంబానికి 2.37 ఎకరాల భూమి తగ్గించి చూపుతున్నారు. భూమి హద్దురాళ్లు వేయలేదు కాబట్టి దీనివల్ల ఇప్పటికిప్పుడు వచ్చే నష్టమేమీ లేదు. భవిష్యత్తులో ఈ రీసర్వే రికార్డులే కీలకమవుతాయి. అప్పుడు పెద్ద సమస్యలు తలెత్తుతాయి. తప్పులుంటే సరి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు చెబుతున్నారు. కానీ ఎన్నిచోట్లని, ఎంతమంది భూములని మళ్లీ మళ్లీ కొలుచుకుంటూ ఉంటారు. చాలా ప్రతిష్టాత్మకమైన రీసర్వే విషయంలో ఇంత గందరగోళ పరిస్థితులు ఉండటం అంత మంచిది కాదు. ఉన్నతాధికారులు దీనిపై మరింత శ్రద్ధ వహించాలి.

**బి కానాల విజయభాస్కరరెడ్డి, న్యాయవాది**

# అధికారిక లాంచనాలతో పాలకొండ్రాయుడు అంత్యక్రియలు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

రాయచోటి రాజకీయ దురంధరుడు,బడుగు,బలహీ న వర్గాల ఆశా జ్యోతి,పేద ప్రజల మనిషి,ప్రజానాయకుడు రాయచోటి పెద్దాయనగా పేరు సంపాదించుకుని గత నాలుగు దశాబ్దాలుగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపీగా రాయచోటి నియోజకవర్గ ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడు రాయచోటి పెద్దాయన(సుగవాసి పాలకొండ్రాయుడు) కు గురువారం రాయచోటి నియోజకవర్గ ప్రజలు అంతిమ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల ప్రీతం రెసిడెన్సీ నుండి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడి పార్థివ దేహాన్ని బస్టాండ్,నేతాజీ సర్కిల్,టానా సర్కిల్,బండ్లపెంట, మాసాపేట,మునెప్పగారిపల్లి, కోనేటిబుగ్గ, పాత రాయచోటి మీదుగా గౌతం థియేటర్ సమీపంలోని సుగవాసి పాలకొండరాయుడు ఘాట్ వద్దకు 5 కిలోమీటర్ల మేర కుటుంబ సభ్యులు,అభిమానుల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర సాగింది.అనంతరంరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ,రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియలు అధికార లాంచనాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని గాలివీడు రోడ్డు లోని గౌతమ్ థియేటర్ పక్కన పాలకొండ్రాయుడు పార్థవదేహానికి జిల్లా అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి, ఆర్డీవో శ్రీనివాసులు, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసులు, తహసిల్దార్ నరసింహకుమార్ ల ఆధ్వర్యంలో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి సుగవాసి పాలకొండ్రయుడు మృతదేహానికి గౌరవ వందనం చేసి,అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు ముగించారు.చివరి రోజు గురువారం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి,తిరుపతి జనసేన పార్టీ నేత హరిప్రసాద్, తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్,సుండుపల్లి మండల టిడిపి నేత చప్పిడి మహేష్ నాయుడు, రాయచోటి నియోజకవర్గం టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిలు పాలకొండ్రాయుడు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.అలాగే మూడవరోజు గురువారం జరిగిన పాలకొండ్రాయుడు అంతిమయాత్రలో ఉమ్మడి కడప జిల్లాలోని పలు నియోజవర్గాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.









# న్యాయవాదికి అధికారిక పదవి కేటాయింపులో ఎమ్మెల్యే ప్రమేయం లేదు

**– సోషల్ మీడియాలో పోస్టులతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఎపిఎస్‌పిడిసిఎల్ లీగల్ సెల్ ప్రతినిధిగా వైకాపా నాయకుడి నియామకంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రమేయం లేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయం నందు పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీలో క్రియాశీలకంగా మదనపల్లి పట్టణానికి చెందిన దినేష్ రెడ్డికి అధికారిక పదవి కేటాయించారని తెలిసిన వెంటనే టిడిపి శ్రేణులు నిరసనలు తెలపడంతో ఆ పదవిని నిలుపుదల చేసినట్లు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందన్నారు.అయితే దినేష్ రెడ్డి తనకు జిల్లా లీగల్ సెల్ ప్రతినిధిగా పదవి లభించిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలవడంతో ఆయన ఆశ్చర్యపోయార న్నారు. తనకు తెలియకుండా మదనపల్లికి చెందిన ఓ వ్యక్తికి పదవులు రావడం పట్ల ఆయన ఆరా తీశారు.తన కార్యాలయం నుండి పొరపాటున సిఫారసు లెటర్ ఇచ్చారా అని పీఏలను వివరణ త్వరగా వారు ఎవరికి లెటరు ఇవ్వలేదని తెలియజేశారు.అయితే కొందరు దినేష్ రెడ్డి ఎమ్మెల్యే కలిసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి గందరగోళ పరిస్థితులు నెలకొల్పార న్నారు.వాస్తవానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నాయకుడు జిల్లా మంత్రి సిఫారసుతో ఈ పదవిని ఇప్పించినట్లు తెలిసిందన్నారు.ఇటువంటి చర్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీస్తాయని,కేవలం ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఇటువంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.గుడ్డ కాల్చి ఇతరులపై వేసే విధానాలని మానుకోవాలని ఆయన హితవు పలికారు.అనంతరం టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు, సూదీళ్ల సుధాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని,సీఎం చంద్రబాబు నాయుడు సూచనలను పాటిస్తూ పార్టీ కార్యకర్తలు,నాయకుల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సమంజసం కాదన్నారు.కరుడుగట్టిన వైసీపీ నాయకుడికి అధికారిక పదవి కట్టపెట్టడంపై ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు.తాము కరుడుగట్టిన తెలుగుదేశం వాదులమని,నామినేటెడ్ పదవులు అధికారిక పదవులను ఇతర వ్యక్తులకు కేటాయిస్తే సహించేది లేదన్నారు.ఈ విషయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పూర్తి స్పష్టతతో ఉన్నారన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారు ఎవరో,పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వారు ఎవరో ఆయనకు తెలుసన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసత్య ప్రచారాలు మాని నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలన్నారు.లేని యెడల తాము సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు నవీన్ చౌదరి,మాజీ సర్పంచ్ రాజన్న,గండికోట గణేష్ బాబు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రహదారుల భద్రత కోసం... పటిష్టమైన చర్యలు చేపట్టాలి



**– జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలి – ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**– రహదారి నిబంధనలపై సంపూర్ణ అవగాహనతోనే ప్రమాదాల నివారణలి – అన్నమయ్య జిల్లాను ప్రమాదాల రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలి**

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా అజెండా అంశాలలో2023, 2024లో జరిగిన ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాదాల డేటా విశ్లేషణ మరియు 3 కంటే ఎక్కువ మరణాలపై ఉమ్మడి తనిఖీ అంశాలపై సమీక్షించారు. 2025- 26లో జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులలో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, సరిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం మరియు గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఇందులో 2023లో మొత్తం 699 ప్రమాదాలు జరుగగా, ఇందులో 325 ప్రాణాంతకం కేసులు, 374 ప్రాణాంతకం కానివి, 367 మరణాలు, 910 మంది గాయపడినట్లు తెలిపారు. అలాగే 2024లో మొత్తం 649 ప్రమాదాలు జరుగగా, ఇందులో 316 ప్రాణాంతకం కేసులు, 333 ప్రాణాంతకం కానివి, 356 మరణాలు, 825 మందికి గాయాలయ్యాయి అన్నారు. అలాగే 2025లో ఇప్పటివరకు మొత్తం 253 ప్రమాదాలు జరుగగా, ఇందులో 112 ప్రాణాంతకం కేసులు, 141 ప్రాణాంతకం కానివి, 123 మరణాలు, 272 మంది గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయని... ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించి రోడ్లలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరిగిందన్నారు. గడచిన రెండు ఏళ్లలో జరిగిన పరిణామాల దృష్ట్యా అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాలువినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో... రవాణా శాఖ, పోలీసుఅనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలు జరగకుండా నివారించ వచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో... బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లు, ఆసుపత్రులు ఉన్నచోట స్పీడ్ బ్రేకర్స్, బేరి గేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ పై అవగాహనతో ఉండాలని, రోడ్ సేఫ్టీ లో పాటించాల్సిన నిబంధనలు తప్పకుండా పాటించాల న్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయమై ప్రతి ఒక్కరూ సీరియస్ గా ఆలోచించాలన్నారు. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మందు కొట్టి డ్రైవ్ చేయడం, అధిక వేగంతో వెళ్లడం, చిన్నపిల్లలకు టూవీలర్ ఇవ్వడం లాంటివి చేయరాదన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాల న్నారు. రహదారి భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాల నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు సురక్షితంగా బయటికి వెళ్లి తిరిగి వచ్చేలా జాగ్రత్తగా పాటించాలన్నారు. జీవితం కంటే ఏది ముఖ్యం కాదని తెలుసుకోవాలన్నారు. అతివేగం ప్రమాదకరం. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు కళాశాలలు ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్‌చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామాగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అన్ని బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి రహదారి మలుపు వద్ద సూచిక బోర్డులు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో హిట్ అండ్ రన్ 24 కేసులకు పరిహారం ఇంకను మంజూరు చేయాల్సి ఉందని ఈ విషయంలో 15 రోజుల్లోగా పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా... యువతకు బైకులు, కార్లను ఇచ్చే తల్లిదండ్రులు కూడా అతివేగం ప్రమాదమని, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించాలని కోరారు. రోడ్డు భద్రతా ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాల న్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు సలహాలు జారీ చేశారు. సమావేశ ప్రారంభంలో ఆయా శాఖల అధికారులు రోడ్డు భద్రత అజెండా అంశాలలో తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. 2024లో మొత్తం 1476 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 2025లో ఇప్పటి వరకు 745 నమోదు అయినట్లు తెలిపారు. 2025లో జనవరి నుండి ఏప్రిల్ వరకు ఉల్లంఘన వారీగా 42వేల కేసులకు మోటారు వాహనాల చలాన్లు జారీ చేసినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు హిట్ అండ్ రన్ కేసులు పెద్ద వాహనాలు, లారీ డ్రైవర్లకు రాత్రి వేళల్లో 9.30 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు టోల్ గేట్ల వద్ద వాష్ అండ్ గో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరి ంచారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఎం వెంకటాద్రి, ఆర్ అండ్ బి జిల్లా అధికారి సహదేవ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ప్రసాదు, ఎంవీఐలు, పోలీస్ శాఖ అధికారులు, డిఎస్పీలు, ఎన్హెచ్ఏఐ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ లాభాలకోసమే 4 లేబర్ కోడ్లు మోడీ తెచ్చారు

**కనీస వేతనం 26 వేలు చెల్లించాలని మే 20 సమ్మె**

**రామాపురం మేజర్ న్యూస్:** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయా లని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పిలుపునిచ్చారు మండల కేంద్రంలో గురు వారం గురువారం ఆయన , రైతుసంఘం ఉపాధ్యక్షులు కె. నాగబసిరెడ్డి లు కార్మికులతో కలసి సమ్మె బుక్ లెట్స్ విడుదల చేసి లేబర్ కోడ్స్ ప్రమాదాన్ని ప్రచారం చేసి కార్మికలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబ్రిటిష్ వాడితో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శిం చారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారనిఆవేదనవ్యక్తంచేశారు. వ్యవసా య నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్ వ్యవసా యం వృద్ధి చేసి రైతులను నట్టేట ముంచేలా తెచ్చే చట్టాలను తిప్పి కొట్టాల న్నారు స్వతం త్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరిదయతో వచ్చినవికాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకుదోచిపెట్టేందుకుకరోనా సంక్షో భాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు,కార్పొరేట్‌శక్తులను సంతృప్తి పరిచేందుకువాడుకుంటుందనివిమర్శించారు. ఇటు వంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.



# ఇంటి నుండే తెలుగు భాషాభివృద్ధి ప్రారంభం కావాలి



– గంగనపల్లి వెంకటరమణ

**రాజంపేట,మేజర్ న్యూస్ :** తెలుగు భాషాభివృద్ధి, సంరక్షణకై ప్రతి ఒక్క తెలుగువారూ తమ ఇంటి నుండే ప్రారంభించడానికి నడుం బిగించాలని హైదరాబాదు వేదికగా జరిగిన సభలో గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. "తెలుగు భాషకు పట్టాభిషేకం" అనే పేరుతో తెలుగు భాషా చైతన్య సమితి మరియు లక్ష్యసాధన ఫౌండేషన్ ల 12వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ సమావేశ మందిరంలో గురువారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులతో నిర్వహిం చిన భాషా సదస్సులో ఆయన ప్రతినిధిగా హాజరై ఉపన్యసించారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ తెలుగు జాతీయులు ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడటం, వ్రాయడం అనేది తమ బాధ్యతగా తీసుకొని, భాషను వినిపిం చేలా కనిపించేలా చేసినప్పుడే భాషాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఇందుకోసం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, నటీ నటులు, క్రీడాకారులు కూడా తమ వంతు బాధ్యతగా తెలుగు భాషాభివృద్ధికి పాటుపడాలని ఆయన అభిలాషించారు. అనంతరం తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత అనే అంశంపై గంగనపల్లి వెంకటరమణ రచించిన పద్యాలను సభా ముఖంగా వినిపించారు. ఈయనతో పాటు తాళ్లపాక గ్రామానికి చెందిన కవి బాలరాజు జనార్దన్ రాజు వినిపించిన కవితలు ఆహూ తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య ఇటికాల పురుషోత్తం, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్, సమన్వయకర్త డాక్టర్ జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎడ్ల కల్లేష్, లక్ష్యసాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞా రాజు, ప్రముఖ కవి, రచయిత రామకృష్ణ చంద్రమౌళి, సభా ధ్యక్షులు తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున తదితరుల చేతుల మీదుగా వీరు శాలువా, ప్రశంసా పత్రము అందుకున్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నూతన నిర్మాణానికి భూమిపూజ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజార్లో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు. భక్తుల సహకారంతో, స్థానిక ప్రజల ఆశీస్సులతో ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుని శెట్టి రమేష్, కొప్పరపు నరసింహులు, కొప్పరపు అరవింద్, కలువా మురళీధర్, మేడా వెంకటసుబ్బయ్య, చలపాటి హరి నాథ్,కామిశెట్టి పార్థసారథి,పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు రూపానంద రెడ్డిని ఆయన సతీమణి వరలక్ష్మమ్మను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ను ఘనంగా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రైల్వే కోడూరు కు చెందిన ఆర్యవైశ్య నాయకులు ఉమ్మడి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా వైకాపా నాయకుడు కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం

– హాజరైన ఎస్.నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి నూతనగృహప్రవేశపూజాకార్యక్రమం మాలే నత్తంపంచాయతీ, కొండూరులో గురువారం ఘనంగా జరిగింది. కృష్ణారెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి హాజరయ్యారు. పెద్దసంఖ్యలో హజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పేరు,పేరునా నిస్సార్ అహమ్మద్ పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు,కార్యకర్తలతో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో నెలకొన్న అభిప్రాయం ఏమిటో అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల తీరు,కూటమి ప్రభు త్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల తీరు ఎలా వుందో ప్రజలు ఏమను కుంటున్నారో నాయకులునిస్సార్‌అహమ్మదుకుతెలిపారు. అనంతరంఅందరికీమంచివిందుభోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ చంద్రా రెడ్డి,మండల కన్వీనర్ కేశవ రెడ్డి,గెవెన్న, బాలాజీ, రమణారెడ్డి, ఉదయ్ కుమార్,సుబ్బారెడ్డి,రఘునాథ రెడ్డి, తట్టినాగ రాజురెడ్డి,నయీం, రాజు, యూనస్ తోపాటు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 11న పీటీఎంలో ఉచిత వైద్యశిబిరం

– యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఈనెల 11వ తేదీ (ఆదివారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం,టి.సదుం బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక కీళ్లు ,ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించ బడునున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ,ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు. ముఖ్యంగా ఈసీజీ,ఎకో, ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించేందుకు పాప్ సీమర్ టెస్ట్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గ ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడడమే నల్లారి కుటుంబ లక్ష్యంఅని ఏపీఐఐసీ లేఔట్‌లో పారిశ్రామిక వాడను ప్రారంభించనున్న శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ఘన స్వాగతం పలికారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం తాటిగుంట పల్లి దగ్గర ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఎంఎస్‌ఎంఇ పారిశ్రామిక వాడను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఏపీఐఐసీ ఎంఎస్ ఎంఈ పారిశ్రామిక వాడ పార్కు ను విచ్చేసిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు కంభం నిరంజన్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు గజ పూలమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొననున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు. ఈ పారిశ్రామిక వాడలతో పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వాడ అన్న నినాదంతో కొత్త శకానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకం వహిస్తుందని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలన్న ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో ఎమ్ ఎస్ ఎం ఇ పారిశ్రామిక వాడలను ప్రారంబించి అన్ని ప్రాంతాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలన్న ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో ఎమ్ ఎస్ ఎం ఇ పారిశ్రామిక వాడలను ప్రారంబించి అన్ని ప్రాంతాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ను ఆయన కోరారు. నియోజవర్గ ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడడమే నల్లారి కుటుంబ ప్రథమ కర్తవ్యమని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఏసి సంబంధిత అధికారులు శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు ధరణి హొటల్ యజమానులు పులి సత్యనారాయణ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, తాటిగుంటపాలెం సర్పంచ్ నగేష్, సురేష్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సత్యం రెడ్డి, దొరబాబు రెడ్డిఎంపీడీవో మనోహర్ రాజు సీనియర్ అసిస్టెంట్, చక్రపాణి, టిడిపి, బిజెపి, జనసేననాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు. కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఏసి సంబంధిత అధికారులు శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు ధరణి హొటల్ యజమానులు పులి సత్యనారాయణ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, తాటిగుంటపాలెం సర్పంచ్ నగేష్, సురేష్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సత్యం రెడ్డి, దొరబాబు రెడ్డిఎంపీడీవో మనోహర్ రాజు సీనియర్ అసిస్టెంట్, చక్రపాణి, టిడిపి, బిజెపి, జనసేననాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు ప్రముఖ నేతలు, పులి సత్య నారాయణ రెడ్డిపాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ర్యాలీ




**రాజంపేట,మేజర్ న్యూస్ :** భారత సైన్యం యొక్క శౌర్యాన్ని స్మరించుకుంటూ, దేశభక్తిని చాటుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, విభాగాధిపతులు అనుబంధ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో సాగిన ర్యాలీ, భారత రక్షణ బలగాలకు మద్దతుగా నిలిచే విద్యా సముదాయ స్వరాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఈ. సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ, భారత సైనికుల ధైర్యం భారతదేశ బలాన్ని ప్రపంచానికి చాటుతోందని ప్రశంసించారు. రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జున రావు మాట్లాడుతూ, భారతదేశం ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నిలుస్తుందని, తన సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎస్.ఎమ్.వి. నారాయణ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచం ఒకే స్వరంతో ఉండాలని, శాంతి పరిరక్షణకు అంతర్జాతీయ మద్దతు అవసరమని పేర్కొన్నారు. ర్యాలీ ముగింపులో దేశ ఐక్యత, సహనం, మరియు సైనిక బలగాలకు అపార మద్దతు అనే స్పష్టమైన సందేశం వెల్లిపించింది. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం జాతీయ సమగ్రత పట్ల ఉన్న నిబద్ధతను చాటడమే కాకుండా, విపత్తులపై భారతదేశంఏకతాటిపైఎలాస్పందిస్తుందో ప్రపంచానికి తెలియజేసింది.




## విశ్వం కళాశాల ఎంబీఏ విద్యార్థులకు ది ఐడియా ఫోర్జ్ కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో ది ఐడియా ఫోర్జ్ అనే ప్రత్యేక ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థులకు జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు,వ్యాపార ఆవిష్కరణలు మరియు ఉద్యమాత్మక ఆలోచనల రూపకల్పనకు మార్గనిర్దేశం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులకు వ్యాపార సమస్యలపై ఆలోచించి,వాటికి నూతన పరిష్కారాలను రూపొందించడంపై కసరత్తులు చేయించడమేకాకుండా, బృందాలుగా విడిపోయి “ఐడియా పిచింగ్”,డిస్కషన్ ప్రెజెంటేషన్‌యాక్టివిటీలలోపాల్గొన్నారు. అనంతరం ఎంబీఏ హెచ్ఓడి డా.జి.ఎల్.మీనాజ్‌మాట్లాడుతూఈ తరహా ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు విద్యార్థులలో లీడర్‌షిప్,ఇన్నోవేషన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ స్కిల్స్‌పెంపొందించడంలోకీలకపాత్రపోషిస్తాయని పేర్కొన్నారు. కళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌డి.రమణా రెడ్డిమాట్లాడుతూ విద్యార్థులకు ఈ వేదిక భవిష్యత్ ఆవిష్కరణలకు బీజం వేస్తుందని పేర్కొన్నారు. ఎంబీఏ హెచ్ఓడిడా.జి.ఎల్.మీనాజ్,ఎంబీఏఅధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలి

–వ్యవసాయ అధికారిని మమతారెడ్డి

**కలికిరి మేజర్‌న్యూస్:** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి సూచించారు. స్థానిక మండల సమైఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పై మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం లో ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్‌లో 30 రకాల విత్తనాలు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సార్వత్రిక సూత్రాలు, మహిళా సంఘాలు ఆచరించవలసిన సప్త సూత్రాలు, ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంతోనే తక్కువ ఖర్చులో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చునని, పురుగు మందులు, కాంప్లెక్స్, యూరియా వంటి రసాయనిక ఎరువులు వాడకం కూడా తగ్గించడం వలన మనుషులకు మంచి



ఆరోగ్యం కూడా లభిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించిన రైతులను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, ఏపీఎం దేవసేన, రైతు సాధికార సంస్థమార్కెటింగ్‌జిల్లా జూనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ పవన్, మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది , ఎంఎస్ ఓబీలు, వి ఒ ఈసీ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉంటా

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**కలకడ,మేజర్ న్యూస్ :** కలకడ మండలం కదిరియచెరువు గ్రామంలో గురువారం వైస్సార్సీపీ మాజి ఏమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పర్యటించారు. గ్రామంలోని వైస్సార్సీపీ కార్యకర్త సోషల్ మీడియా పీలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరంజీవి యాదవ్ తండ్రి వెంకటరమణ యాదవ్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందడంతో వారి కుటుంబాని పరమర్శించి చింతల నివాళులు అర్పించారు వారికి ధైర్యం చెప్పారు. ఆధైర్య పడద్దని వైయస్సార్సీపి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చి నేను నిత్యం అందుబాటులో ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్ నాయుడు, మండల కన్వీనర్ కమలాకర్ రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాబు రెడ్డి,జీవీ కిషోర్,చలమయ్య గౌడ్, శేఖర్, మాధవ్‌తదితరులు పాల్గొన్నారు.

## నేడే సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

– ఎంపీడీవో భానుమూర్తి రావు

**కలికిరి మేజర్‌న్యూస్:**
నేడు జరగబోయే సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తి రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ నేడు జరగబోయే సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలు, గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలుపై చర్చ ఉంటుందని దీనిపై సంబంధిత శాఖ అధికారులు తమ శాఖ పట్ల అవగాహన కలిగి ఉండి అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు, సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

## వైకాపా పబ్లిసిటీ వింగ్ బలోపేతానికి కృషి చేయండి

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపి పబ్లిసిటీ వింగ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంటుగా హరిప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం హరిప్రసాద్ రెడ్డి సదుం మండలం,యర్రాతివారిపల్లిలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో పబ్లిసిటీ వింగ్ అనేది అత్యంత ప్రధానమైన విభాగమన్నారు. ఆ విభాగానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎన్నికైన హరి ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి,పార్టీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా 2029లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినమాజీ సీఎం జగన్,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియోజకవర్గ వైకాపా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఇప్పటి నుండే కష్టపడి 2029 ఎన్నికల్లో వైకాపా గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# పెద్దాయనను కోల్పోవడం తీవ్ర బాధాకరం




**రాయచోటి,మేజర్‌న్యూస్ :** యోధానయోధుడు ,నిరంతర శ్రామికుడు,నిరంతరం ప్రజలకోసం తపించే మాజీ పార్లమెంట్ మరియు శాసన సభ్యులు అయిన పెద్దాయన సుగవాసి పాలకొండరాయుడు మృతి చెందడం తీవ్ర బాధాకరం అని రాజంపేట టిడిపి నాయకులు తెలియజేశారు. గురువారం రాజంపేట తెలుగుదేశం నాయకులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ,.తెలుగుదేశం నాయకులు శామీర్ భాష.గీతాంజలి రమణ,నాగినేని నాగేశ్వర్ రావు, కె ఎస్ నరసింహ,. సు ధాకర్.. వరదయ్య..తోట రామయ్య..అబ్బిగారి గోపాల్, త్రివేణి..ప్రేమ్ కుమార్,శివ తదితరులు రాయచోటిలో ఘన నివాళులు అర్పించారు. తర్వాత వారి కుమారులు అయిన రాజంపేట సుగవాసి సుబ్రమణ్యం కి, ప్రసాద్ కి తమ ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. ఆయన లేని లోటు ఎవరు పూడ్చ లేనిదని అన్నారు.



## ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన సేఫ్టీ అధికారులు

– కిరాణా షాపులపై దాడులు నిర్వహించిన జిల్లా సేఫ్టీ అధికారి షమీం భాషా

– ఎక్స్పైర్ అయిన కిరాణా షాప్‌లపై ఉక్కు పాదం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అనమయ్య జిల్లా టి. సుండుపల్లి మండలం అగ్రహారం పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కిరాణా షాపులలో గడువు ముగిసిన కురుకురేలు పాలు పెరుగు కూల్ డ్రింక్ లు విచ్చలవిడిగా అమ్ముతున్నారని 1 టీవీ లో ప్రసారమైన కథనంపై స్పందించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి షమీం భాష తనిఖీలు నిర్వహిం చారు అనంతరం కిరాణా షాపుల లో గడువు ముగిసిన పాలు కురుకురేలు పరిశీలించగా అందులో గడువు ముగిసిన పాల ప్యాకెట్లు కురుకురేలు జిల్లా సేఫ్టీ ఫుడ్ అధికారులు కిరాణా షాపు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైతే గడువు ముగిసినటివి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎవరిని వదిలే పరిస్థితి లేదని జిల్లా సేఫ్టీ ఫుడ్ అధికారి షమీం భాషా సీతారామయ్య. తెలిపారు

## గ్రంథాలయంలో విద్యార్థులకు గణితం ప్రాథమిక భావనలను వివరించిన గవర్నమెంట్ టీచర్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న శాఖా గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపు సందర్భంగా గ్రంథాల అధికారి మండల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారము విద్యార్థిని విద్యార్థులకు గవర్నమెంట్ హై స్కూల్ నుండి మురళి గణితము నుండి ప్రాథమిక భావనలను క్షుణ్ణంగా విద్యార్థినీ విద్యార్థులకు వారికి అర్థమయ్యే విధంగా చాలా చక్కగా వివరించారని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి తన మేధో సంపత్తిని పెంపొందించడానికి ద్రోహదపడుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థినీ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్కువమంది స్థానిక పట్టణంలోని చిట్వేల్ రోడ్లో ఉన్న గవర్నమెంట్ జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్ చెందిన విద్యార్థునులని ఆయన తెలిపారు. ప్రతి దినం విద్యార్థులు పెరుగుతున్నారని, వచ్చిన ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థికి అందరికీ స్నాక్స్ చల్లని మంచినీరు అం దిస్తున్నామని గ్రంథాలయ అధికారి మండల శ్రీనివాసులు తెలియజేశారు.

## ఆదర్శ ఉద్యోగుల ప్రోత్సాహకాలు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు డిపో గ్యారేజ్ నందు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ గురువారం ఏర్పాటు చేశారు . ఈసమావేశంలో అత్యధిక కే యం పి ఐ ఏప్రిల్ 2025 మాసం నందు ప్రతిభ కనబరిచిన ఇద్దరు డ్రైవర్లకు ప్రధమ బహుమతి కింద యం ఆర్.మూర్తి ,డ్రైవర్ ఇ .552838 ఏప్రిల్ మాసం నందు 154.93 లీటర్లు డీజిల్ మిగులుబాటు చేసినందుకుగాను చెక్కు రూపంలో రూ.500 /రూపాయలు ద్వితీయ బహుమతి కింద యర్రయ్య ,డ్రైవర్ ఇ.512630ఏప్రిల్ మాసం నందు 139.13 లీటర్లు డీజల్ మిగులుబాటు చేసిందానికి ,వారికి రూ.300/రూపాయలు చెక్కు రూపంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఇ పీ కే నందు ప్రతిభ కనపరిచిన ఏడుగురు కండక్టర్లకి ఒక్కొక్కరికి రూ.100/ బహుమతి చెక్కు రూపంలో ఇవ్వడం జరిగింది. ఇంధన పొదుపు గురించి, ఓం ఆర్ పెంపుదల గురించి వివిధ రకాలైన సూచనలు ఇవ్వడం జరిగిందని పీలేరు డిపో మేనేజర్ నిర్మల తెలిపారు.




## భాకరాపేట హెచ్పిసిఎల్‌లో మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమం




విపత్కర ప్రమాదాలపై అవగాహన



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఎలాంటి విపత్కర పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప- చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ ప్రోగ్రాం నిర్వహించారు మండలంలోని కడప – చెన్నై జాతీయ రహదారి భాకరాపేట సమీపాన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నందు గురువారం ఎలాంటి విపత్కర పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా గురువారం డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులు, లేదా ఇతర విపత్కరణ పరిస్థితిలో అనుకోని అగ్నిమాపక ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడ్డ వారిని సకాలంలో అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించి వైద్యుల సమక్షంలో వైద్య చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడడం లాంటి వాటిపై సంబంధిత విభాగాల సిబ్బంది స్పందించే విభాగంపై మాక్ డ్రిల్ ప్రోగ్రాం లో కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించి ప్రమాదాలపై అవగాహన కల్పించి జాగ్రత్తలు తెలియజేశామని ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే భద్రతాపరమైన చర్యలు ఎలా చేపట్టాలో సైరన్ మ్రోగించి కార్మికులను సిబ్బందిని అప్రమత్తం చేయాలని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో డీజీఎం, ఓబయ్య, డిపో మేనేజర్ సతీష్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, అగ్గిమాపక సిబ్బంది, సిద్ధవటం ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు






## పురాతన కోనేరు పూడికతీత పనులపై చొరవ చూపండి

డ్వామా పీడీ. వెంకటరత్నం



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఉపాధి హామీ కరువు పనుల జోరు పెంచాలని జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఏపీ డి నందకుమార్ రెడ్డి, ఏపీవో అంజనప్పలను ఆదేశించారు. ఆయన గురువారం ఉదయం మండలంలోని రెడ్డి కోట పంచాయతీ రెడ్డికోట కాలువ లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పనులలో వేగం పెంచాలని సూచించారు. ఉపాధిలో భూగర్భ జలాల సంరక్షణ తో పాటు రైతులకు పండ్లతోటలు, పశుగ్రాసం, సిరికల్చర్ పెంపకం, ఇంకుడు గుంతలు తవ్వకం, చెరువుల ఆయకట్టులో కాలువల మరమ్మత్తుల పనులు, పురాతన కోనేరు పూడికతీతల పనులపై క్షేత్ర సహాయకులు చొరవ చూపేలా సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులతో ప్రతి ఒక్కరికి పని కల్పించి వలస నివారణకు సహకరించాలన్నారు.రైతుల పండ్ల తోటలలో ఇంకుడు గుంతలు తవ్వడం శ్రేయస్కరమని భవిష్యత్తులో పండ్ల తోటలకు నీటి ఎద్దడి నివారణజరుగుతుందన్నారు.క్షేత్ర సహాయకులు ప్రతి గ్రామంలో పనులపై అవగాహన కల్పించి భూగర్భ జలాలు పెంపుతో పాటు రైతులకు ఉపయోగపడే పనులు నిర్వహణ వారికి జీవనోపాధి కల్పించడానికి కృషి చేయాలని సూచించారు. కూలీలకు వడదెబ్బ తగలకుండా పనుల వద్ద ఉపశమన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచకపోతే ఉపాధి హామీ సిబ్బంది పై చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ బాలగంగాధర్, క్షేత్ర సహాయకుడు సాయి ప్రసాద్ కూలీలు ఉన్నారు.

## ఆపరేషన్ సింధూర్, భారత సాయుధ దళాల సాహసానికి ప్రతీక

సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ గురించి విన్నాక నా గుండె గర్వంతో నిండి పోయిందని సయ్యద్ మెహతాజ్ బేగం అన్నారు. ఈ దేశంలో జన్మించినందుకు, ఈ దేశాన్ని రక్షించే సైనికులున్నందుకు నాకు నిజంగా గర్వంగా ఉంది.మన భారత సాయుధ దళాలు భూసేనా, నౌకా దళం, వాయు దళం ఎంత గొప్పగా సమన్వయంతో పనిచేసారో చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. దేశంలో ఎంత అశాంతి నెలకొన్నా, విదేశాల్లో ఎంతటి సంక్షోభం జరిగినా, మన జవాన్లు వెనుకాడరని ఈ ఆపరేషన్ మరోసారి నిరూపించింది.మన దేశ పౌరులను రక్షించడమే కాదు, ఇతర దేశాల వారిని కూడా రక్షిస్తూ చూపిన మానవతా విలువలు నిజంగా ఎంతో గొప్పవి. సైనికులు తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి పని చేయడం చూసినప్పుడు వారి పట్ల నాకు గాఢమైన గౌరవం కలుగుతోంది. వారు చేసిన త్యాగాన్ని మాటల్లో వివరించడం సాధ్యం కాదు.ఒక్కసారి ఒక్క మనసుతో మన దేశం ఈ వీరులకు వందనం చెప్పాలి. సింధూర్ రంగులో మన దేశ సైనికులు రక్తం ధారగా పారనివ్వకుండా, ముందుండి మనల్ని కాపాడుతున్నారు. వారిని చూసి నా కన్నీళ్ళు ఆగలేదు అవి గర్వంతో, ఆభిమానంతో వస్తున్న భావోద్వేగం కన్నీళ్ళు.మన జాతి రక్షణ కోసం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే వీరులకునావందనాలనీ ఆమె తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం

– అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు,భక్తులు – పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,చిప్పిలి నందు చిట్టి అన్నవరంలో గల శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్య నారాయణ స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది.గురువారం ఆలయ కమిటీ అధ్యక్షులు కంచేపల్లి అమరనాథ్ కమిటీ సభ్యులు సంయుక్త ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాతం,శ్రీ రమాదేవి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వార్లకు పంచామృతాభిషేకం,శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం,వేద పఠనం,మంత్రపుష్ప సమర్పణ,శ్రీ వరసిద్ధి సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం,అలంకరణ, నూతన వస్త్రధారణ కార్యక్రమాలు జరిగాయి.అదేవిధంగా శ్రీ మహా గణపతి హోమం, పూర్ణాహుతి అనంతరం శ్రీ రమాదేవి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు ఫణితేజ శర్మ, పురోహితులు దుర్గరాజు సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కంచేపల్లి అమరనాథ్,ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,ఆలయ కోశాధికారి విరూపాక్షం దివాకర,పాలక మండలి సభ్యులు మహేశ్వరుల శివశంకర్,మునిగోటి శ్రీనివాస శర్మ,అక్షింతల కుమారస్వామి, డా.ఆలూరు శ్రీకర్,వీ.కే చంద్రశేఖర్ బాబు,మునిగోటి కుమార్, అన్నసాగరం రవి కుమార్,ఆలూరు గౌరీశంకర్,కాటేపల్లి భాస్కర రావు,అప్పలభట్ల ఆది నారాయణ శాస్త్రి,అన్నసాగరం ప్రభాకర రావు,అన్నసాగరం నటేశ్వర రావు,మునిగోటి ఎల్లప్ప శాస్త్రి మరియు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.సాయంత్రం చిప్పిలి గ్రామంలో శ్రీ సత్య నారాయణ స్వామి గ్రామోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తాదులు ఆలయ కమిటీ పర్యవేక్షణలో ప్రదర్శన శోబాయమానంగా జరిగింది.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ మాట్లాడుతూ స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం జయప్రదం చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటు మౌలిక వసతులు కల్పనకు దాతలు,భక్తులు విరాళాలు అందించి తోడ్పాటునివ్వాలని కోరారు.స్వామివారి సేవ కోసం భక్తులు అందించిన కానుకలను వినియోగిస్తున్నామని వెల్లడించారు.పాలక మండలి సభ్యులు మునుగోటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి ఏటా ఆనవాయితీగా స్వామివారి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంచేసేస్వామివారిగాభక్తుల ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గడిచిన రెండు రోజులుగా ఆలయంలో విశేష పూజలు,హోమాలు,స్వామివారి వార్షిక కళ్యాణోత్సవంతో పాటు గ్రామోత్సవం,భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించామని తెలిపారు.

## మిట్స్ విద్యార్థినికి ప్రతిష్టాత్మక స్టెమ్ స్టార్స్ స్కాలర్షిప్

– అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఎస్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.నందినికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన స్టెమ్ స్టార్స్ వారు స్కాలర్‌షిప్‌ను అందించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు.ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన స్టెమ్ స్టార్స్ స్కాలర్‌షిప్ కు ఎంపికైన విద్యార్థుల్లో మన పి.నందిని ఒకరుగా ఎంపికైనందుకు గర్వంగా ఉందని స్టూడెంట్స్ వెల్ఫేర్ సెల్ ఇంచార్జి డాక్టర్ సమీనా తెలియ జేశారు. పి.నందిని కష్టపడి సాధించిన అర్హత, అకాడమిక్ ప్రతిభ వ్యక్తి గత లక్ష్యాల ద్వారా రూ.67,500 స్కాలర్ షిప్‌కి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అందించే ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు గ్రామీణ మరియు సామా జికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆశా జ్యోతి వలె నిలుస్తున్నాయన్నారు. స్కాలర్షిప్ సాధించిన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల తదితరులు అభినందనలు తెలియజేశారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఈశ్వరయ్య



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం కుమ్మర పల్లి గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం శివరామకృష్ణదేవరా నూతన గృహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించబడింది. గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ శివరామకృష్ణదేవరా తన నూతన గృహంలో సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే పేదల సమస్యల పట్ల అనునిత్యం వారి పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని వారి ఇంటి వద్దకు సమస్యపై ఎవరు వచ్చినా వారి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కష్టమని అని వచ్చేవారికి చేయూతగా నిలబడాలని ఫలానా ఇంటికి వెళ్లడం ద్వారా మన సమస్యలు విని పరిష్కారం దిశగా అడుగులు వేస్తారని మనకు చేయూత ఇస్తారని ధైర్యం ఈ గృహం ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ వెంకట శివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, కార్యవర్గ సభ్యులు సిద్దిగల శ్రీనివాసులు, సుధీర్ మురళి చిన్నయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి బాలకృష్ణారెడ్డి సిపిఐ నాయకులు కృష్ణ చైతన్య రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగలమని , మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ, సిపిఐ నాయకులు సికిందర్ నాగమ్మ హరి నాగేశ్వరరావు బాలకృష్ణారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు చిట్వేలి రవికుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశం వేళ వెలుగు ప్రత్యేక పాఠశాలలో డీఈ అన్నవితరణ

– అభినందించిన సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు గురువారం తంబళ్లపల్లి గృహనిర్మాణ శాఖ డీ.ఈగా విధులు నిర్వహిస్తున్న ఎద్దులవాని వెంకట రెడ్డి మదనపల్లె పట్టణం,రెడ్డీస్‌కాలనీలోగృహప్రవేశం చేశారు. దీనిని పురస్కరించుకొని వెలుగు చిన్నారులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి నూతనంగా నిర్మించిన భవనాన్ని సందర్శించి వెంకట రెడ్డి దంపతులకుశుభాకాంక్షలు తెలిపివిందులో పాల్గొన్నారు.వెలుగుచిన్నారులు,వృద్ధులుకలసిపది మందిమంచికోరేమీరుపదికాలాలపాటు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సదాకల ంజీవించాలనికోరారు.అధికారులుశుభ కార్యా లను నిరాడంబరంగాచేసుకునిసమాజ సేవలో భాగస్వాములుకావాలనిఆయన పిలుపునిచ్చారు.





## ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు



- మహిళా నారీమణులు కల్నల్ సోఫియా ఖురేషి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ అభినందనలు
- సామాన్యుల ప్రాణాలకు ముప్పు లేకుండా ఉగ్రవాదాన్ని అంతం పలకాల్సిందే
- ఆపరేషన్ కగార్ శాంతి చర్చలు జరగాలి
- ఆపరేషన్ కగార్ పేరుతో ప్రకృతి వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి
- మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా సమితి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

**నందలూరు మేజర్‌న్యూస్:** పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలు పై దాడి చేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ను చేపట్టి ఉగ్రవాదానికి భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేయడాన్ని ఆనందించే విషయమని పాకిస్థాన్ భూభాగం నుంచి ఉగ్ర కార్యకలాపాలకు తావు లేకుండా ఉండేందుకు అక్కడి ఉగ్రవాద మౌలిక వసతులపై ఉక్కుపాదం మోపేలాఈ దాడి ఉగ్రవాదులకు ఒక సమాధానమని వారు అన్నారు. ఈ ఆపరేషన్ లో మహిళా నారీమణులు దేశం పైకి వస్తే ఏ మాత్రం సహించమని ముస్లిం మహిళ అయినా కల్నల్ సోఫియా ఖురేషి , హిలాల్ అహ్మద్ అలాగే వింగ్ కమాండర్ మహిళా వ్యోమికా సింగ్ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.అదే సమయంలో ప్రాదేశిక శాంతి, దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు. అమాయకుల రక్తపాతం, కవ్వింపు చర్యలతో ఉగ్రవాదం మూలాలపై దాడి చేయడం ఉగ్రవాద శిబిరాలను, పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లోని ఉగ్రవాద మౌలిక వసతులను ధ్వంసం చేయడం పాకిస్తాన్ దేశంలో ఉగ్రవాద నెట్వర్క్ లేకుండా చేయాలని ఆయన అన్నారు. అలాగే హిమానీ నర్వాల్, షైలా నేగి వంటి మహిళల పై ద్వేషాన్ని రెచ్చగొట్టే లాంటి వ్యాఖ్యలను నిరోధించాలని, ఈ దేశం జోలికొస్తే కుల మత లింగ బేధాలు లేకుండా అందరూ ఐక్యంగా ఉంటున్నారని ఒకపక్క దేశ ప్రజలు నిరూపిస్తున్నారని ఈ దేశం మాది మా దేహాలు ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానీ అనే నినాదంతో దేశమంతా ఉగ్రవాదంతాన్ని కోరుకుంటున్నారు. ఆపరేషన్ కగార్' పేరుతో అమాయక గిరిజనుల పైన హత్యాకాండ చేస్తున్నారని ఈశ్వరయ్య విమర్శించారు.గిరిజన ప్రాంతంలో 400 మందిని హత్య చేయించి... కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాక్షసానందం పొందుతున్నారని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలకు పిలవాలని సూచించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రకృతి సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను అంబానీ, అదానీ లాంటి వారికి దోచిపెట్టి ప్రయోజనం కల్పించేందుకే పని చేస్తుందన్నారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా... ధరలు తగ్గించడం ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులు కార్మికచట్టాలనురూపుమాపినాలుగులేబర్‌కోడ్లను తీసుకు వచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని మరోవైపు ప్రభుత్వ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు ధారతత్వం చేస్తూ ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమలు ఏమీ లేకుండా చేస్తున్నారని వీటన్నిటి పైన ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ వెంకట శివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శిపిమహేష్,కార్యవర్గసభ్యులుసిద్దిగల శ్రీనివాసులు,సుధీర్‌మురళిచిన్నయ్యరైతుసంఘంజిల్లా కార్యదర్శివంగిమల రంగారెడ్డి బాలకృష్ణారెడ్డి సిపిఐ నాయకులు కృష్ణ చైతన్య రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుపండుగలమని,మహిళాసమాఖ్యజిల్లా అధ్యక్షురాలుసరోజనమ్మ,సిపిఐనాయకులుమురళి,హరి, సెల్వకుమార్ బాలకృష్ణారెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో బత్యాల



**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నవరంలో సత్యనారాయణ స్వామివారికి కళ్యాణం జరిగే స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వాసనామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాద అనగా గురువారం నాడు రైల్వేకోడూరు లోని శ్రీ ఆర్యవైశ్య సమాజము నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉబయదారులు కామిశెట్టి బద్రీనాథ్, కామిశెట్టి పార్ధసారథి, లేట్ సగళా మోహన్ రావు, కంభం నరసింహులు, చలపతి లక్ష్మీ నరసింహులు శ్రేష్టి, లేట్ మంచికంటి ఆంజనేయులు, కొల్లు మల్లికార్జునరావు, వాక్చర్ల సుబ్బారావు, చందా కృష్ణయ్య, పడిదం మల్లికార్జునరావు, కామిశెట్టి బాలాజీ మరియు వారి కుటుంబసభ్యులు నిర్వహించిన శ్రీ రమాదేవి వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వారు బత్యాల ని శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కుటుంబసభ్యులు మరియు పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంకా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పింఛా ప్రాజెక్ట్ కు స్వల్పంగా వరద నీరు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి ఇటీవల కురిసిన వర్షాలకు వంకల ద్వారా పింఛా ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు చేరినట్లు నీటిపారుదల శాఖ ఏ ఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. గురువారం సాయంత్రానికి 126 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరిందని ప్రస్తుతం 987. 20 అడుగులు 124. 34 ఎంసీ ఎఫ్ టి లు నీటి నిల్వ ఉండగా ఇన్ఫ్లో 126 క్యూసెక్కులు లీకేజీలో మూడు క్యూసెక్కు లు కుడి కాలవకు నాలుగు క్యూసెక్కులు విడుదల అవుతున్నట్లు ఏ ఈ తెలియజేశారు. ఇంకా ఎగువ ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నట్లు ఆయన తెలిపారు



## జీవో నెంబర్ 30 ప్రకారం పట్టాలు మంజూరు చేస్తాం

### – మదనపల్లి తహసిల్దార్ ధనుంజయులు వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** 2018-19 సంవత్సరానికి ముందు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొన్న వారికి జీవో నెంబర్ 30 ప్రకారం రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని మదనపల్లి తహసిల్దార్ ధనుంజయులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పొన్నీటిపాలెం పంచాయితీ పరిధిలో ప్రజలకు ఆయన జీఓ నెంబరు 30పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ స్థలాలు,గయాళ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారు జీవో నెంబర్ 30 ద్వారా పట్టాలు పొందవచ్చునన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిచేసి సంబంధిత సచివాలయాల్లో అందజేయాలన్నారు. అనంతరం టిడిపి యువ నాయకులు బీదం గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 30 ద్వారా ప్రజలకు పట్టాలను అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ అవకాశాన్ని పంచాయతీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

### – ఆప్యాయంగా పలకరించిన మహిళలు,ప్రజలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం పరిధిలో గురువారం జరిగిన కార్యక్రమాలకు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా చౌడసముద్రంలోని చుంచు జయరాం రెడ్డి మనువడి తలనీలాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా బిల్లూరివారి పల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి దాయాదుల దశదినకర్మలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో ఆయన మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో ప్రస్తుత పరిస్థితులపై కాసేపు చర్చించారు. ప్రజలకు వైకాపా నాయకులు, కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు.



## పాలకొండరాయుడు మృతి టిడిపికి తీరని లోటు

### తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెం టు పరిధిలో తెలుగుదేశం పార్టీకి కొండంత అండగా నాటికి నేటికీ సుగవాసి పాలకొండ రాయుడు కుటుంబం ఉండేదని నేడు పాలకొండ రాయుడు మృతి పార్టీకి తీరని లోటని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విదేశీ పర్యటన నుండి నేరుగా సమన్వ యకర్త సీడ్ మల్లికార్జున నాయుడుతో కలిసి రాయచోటికి వెళ్లి సుగవాసి పాలకొండ్రాయుడు భౌతిక కాయం కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకలు తీరిన రాజకీయ ఉద్దం డుడు సుగవాసి పాలకొండ రాయుడు తెలుగుదేశం పార్టీకి దశాబ్దాలుగా సింహ స్వప్నంలా రాజంపేట పరిధిలో తిరుగులేని నాయకుడిగా పార్టీకి కొండంత అండగా నిలిచి సేవలు అందించిన ఘనత ఆయన దక్కిం చుకున్నట్లు చెప్పారు. రాజంపేట ఎంపీగా, రాయచోటి ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో సైతం ఆయన కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నేటికీ ఆయన కుటుంబం సైతం పార్టీకి అండగా నిలబడితండ్రికితగ్గతనయుడిగాసుగవాసిబాలసుబ్రమణ్యంప్రజాహిత కార్యక్ర మాలలో పాల్గొని సేవలందిస్తున్నట్లు కొనియాడారు. ఆయన వెంట కురబల కోట మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్ర, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సబ్సిడీ మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

### ఎంపీడీవో హరి నారాయణ



**ములకల చెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని అర్హులైన మైనార్టీ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 38 మైనారిటీ సబ్సిడీ రుణాలు మంజూరు అయినట్లు ఎంపీడీవో హరి నారాయణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మైనార్టీలో సబ్సిడీ రుణాలకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మొదటి యూనియన్ బ్యాంక్ పరిధిలో 9, బురకాయలకొట ఇండియన్ బ్యాంక్ పరిధిలో 8, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చౌడ సముద్రం పరిధిలో 5, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ములకలచెరువు పరిధిలో 8,ములకలచెరువు కెనరా బ్యాంకు పరిధిలో 8 రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు సంబంధితబ్యాంకులలోఖాతాదారులుగాఉన్న లబ్ధిదారులు యూనిట్ల వివరాలు , సంబంధిత సర్టిఫికెట్ల వివరాల కోసం ఎంపీడీవో కార్యాలయ అధికారుల సూచనలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు

## కొండమాచుపల్లెలో శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** స్వస్తిశ్రీ విశ్వాసబసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి గురువారం మే 10న ప్రారంభమై వైశాఖ బహుళ సప్తమి శనివారం మే 18 వరకు మండలంలోని కొండమాచపల్లి గ్రామం ఆధ్యా త్మిక ఉత్సవంతో సందడిగా మారనుంది. శ్రీ పద్మశాలియ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించునున్న శ్రీ భద్రావతి భావనారాయణ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది మరింత భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఉత్సవాలు పద్మశాలీయ కుల పరంపర, సంస్కృతి సమాఖ్య గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఉంటాయని వెల్లడించారు. స్వామివారి నిత్యార్చన, హోమాలు, రథోత్సవం, కల్యాణోత్సవం వంటి కార్యక్రమాలు భక్తుల హృదయాలను రంజింప చేయనున్నాయని తెలిపారు.



విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664